మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే

దిల్‌సుఖ్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ప్రణాళికాబద్ధంగా మురుగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూగడ్డిఅన్నారం కాలనీలో ఆదివారం ఆయన పర్యటించి, మురుగునీటి కాలువ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ టన్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి మురుగునీటి సమస్యల నుంచి విముక్తి చేయడం జరుగుతుందన్నారు. పనులు చేపట్టే సమయంలో కాలనీవాసులు జీహెచ్‌ఎంసీ అధికారులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే రంగారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంట్రాక్టర్లు

కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

- ఎమ్మెల్యే మల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంట్రాక్టర్లు

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో ఆదివారం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కాంట్రాక్టర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనుల గురించి ఎమ్మెల్యేతో చర్చించారు.

నూతన కార్యవర్గం నియామకం

పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా యంజాల సంజీవ, ఉపాధ్యక్షుడిగా రవీందర్, తోట విజయేందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా విక్రమ్‌బాబు, సంయుక్త కార్యదర్శి దేశారం మహేష్‌గౌడ్, పండుగుల రమేష్, కోశాధికారిగా సోమగోని రమేష్‌గౌడ్, సలహాదారుడిగా పోలపల్లి రాజు, కార్యవర్గ సభ్యులుగా లింగస్వామి, స్వామి, సందీప్‌శివరాజ్‌సింగ్, లక్ష్మణ్, ప్రవీన్, నారాయణ, కరుణ్‌కుమార్, లఖిల్ ఎన్నుకున్నారు.

ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

సైదాబాద్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్‌కాలనీ థీమ్ పార్కు ఆవరణలో మూడు రోజుల పాటు జరిగిన తాజ్‌బాయ్ స్మారక బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ముగిసాయి. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలు ఆద్యంతం పోటాపోటీగా సాగాయి. విజేతకు నిర్వాహకులు మెడల్స్, బహుమతులు అందజేశారు. నయన్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో మాధవరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి మహావీర్‌రెడ్డి, చంద్రపాల్‌రెడ్డి, కీర్తిజ్ఞానేశ్వర్, చందు, సత్యనారాయణరెడ్డి, పాండయ్య పాల్గొన్నారు.


నల్ల, ఎర్రపోచమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

ఘనంగా నల్ల, ఎర్రపోచమ్మ ఆలయ వార్షికోత్సవాలు

చంపాపేట, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): చంపాపేటలోని నల్ల, ఎర్రపోచమ్మ ఆలయంలో భక్తులు ఆదివారం 9వ వార్షికోత్సవాలను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను అమ్మవార్లు ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని ప్రార్థించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గూడూరు అవినాష్‌రెడ్డి, లింగాల దశరథ్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, మెట్టు వెంకట్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, యుగేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

- వనస్థలిపురం ఆలయ కమిటీల ప్రతినిధులు

వనస్థలిపురం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వనస్థలిపురంలోని పలు ఆలయ కమిటీల ప్రతినిధులు అన్నారు. ఆదివారం వనస్థలిపురం లక్ష్మీగణపతి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ అశోక్‌కుమార్‌గౌడ్, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కె.లక్ష్మయ్య, రామాలయ చైర్మన్ లక్ష్మణ్ రావు తదితరులు మాట్లాడారు. వనస్థలిపురంలో ఆలయాలను నిర్మించి, వాటి నిర్వహణ చేపడుతూ వాటిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాలనీల్లోని భక్తులకు ఆలయంలో స్వామివార్లకు సేవ చేసుకోవడానికి తగిన అవకాశం కూడా ఏర్పాటు చేశామన్నారు. కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు వాట్సాప్ గ్రూప్‌లలో ఇష్టం వచ్చిన విధంగా అసత్య ఆరోపణలు చేస్తూ ఆలయాల ప్రతిష్ఠతను దెబ్బతీయడానికి పూనుకోవడం సరైంది కాదన్నారు. ఆలయాలకు వచ్చే ప్రతి నగదుకు లెక్కలున్నాయని, అందుకు బ్యాంక్ ద్వారా నిర్వహణ ఉంటుందన్నారు. భక్తుల నుంచి వచ్చిన విరాళాలను ఆలయ నిర్వహణకు మాత్రమే వాడుకుంటామని, ఆలయంలో ఏదైనా కార్యక్రమం నిర్వహించాలంటే ఆలయ కమిటీ సమావేశం నిర్వహించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు డా.ప్రభాకర్, కంచి కృష్ణమోహన్, మిట్టా రామ్మోహన్, బాలేశ్వర్, సురేష్ పాల్గొన్నారు.


టఫ్‌ఐడీసీ చైర్మన్ చల్లాకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీల ప్రతినిధులు

కాలనీల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

సరూర్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని ఆదిత్యానగర్, ఆదర్శనగర్, ఎల్బీఆర్‌కాలనీ, ఎన్‌బీఆర్ ఎక్స్‌టెన్షన్, మారుతీనగర్, మణికంఠకాలనీ, గౌతంనగర్ తదితర కాలనీల్లో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం నిమిత్తం టఫ్‌ఐడీసీ నుంచి నిధులు కేటాయించాలని ఆయా కాలనీల ప్రతినిధులు టఫ్‌ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డిని కోరారు. ఈ మేరకు ఆదివారం వారు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లో నిధులు సమృద్ధిగా లేనందున టఫ్‌ఐడీసీ నుంచి నిధులు విడుదల చేయాలని వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, ఆయా కాలనీల ప్రతినిధులు వి.రాఘవరావు, సుబ్బయ్య, సీహెచ్ చంద్రశేఖర్, నర్సింహాచారి, అంజల్‌రావు పాల్గొన్నారు.

దేశ భద్రతతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉండాలి

వనస్థలిపురం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): దేశ భద్రతతో పాటు దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ శారదానగర్‌లోని ప్రసిద్ధ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో దేశ భద్రతతో పాటు దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ కార్పొరేటర్ స్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరూ సుఖఃసంతోషాలతో జీవించాలని, తీవ్రవాదుల దాడి ఇకనుంచైన శాశ్వతంగా నిలిచిపోవాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యజ్ఞభగవాన్, సుబ్బారావు, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, వారణాసి లక్ష్మి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి నివాళ్లు అర్పిస్తున్న కార్పొరేటర్లు నర్సింహారెడ్డి, నవజీవన్‌రెడ్డి, వాకర్స్



ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి నివాళ్లు అర్పిస్తున్న కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ తదితరులు


లక్ష్మీనగర్‌లో ర్యాలీలో కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి, కాలనీ ప్రతినిధులు

ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

హయత్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఇంజాపూర్ గ్రామంలో హనుమాన్ మందిరం నుంచి సాగర్ రహదారి కమాన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేత పట్టుకుని ర్యాలీ నిర్వహించారు.

సైదాబాద్: ఉగ్రవాద దాడిని ఖండిస్తూ లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీనగర్ పార్కు నుంచి ప్రారంభమైన ర్యాలీ వినయ్‌నగర్, ప్రశాంత్‌నగర్ మీదుగా కొనసాగింది. అనంతరం మౌనం పాటించారు. కాలనీ అధ్యక్షుడు సీఎస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చంపాపేట: పహల్గాంలో ఉగ్రదాడిని ఖండిస్తూ మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి కర్మన్‌ఘాట్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందె సురేష్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్ కుమార్‌గుప్తా మాట్లాడుతూ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

వనస్థలిపురం, మన్సూరాబాద్‌లలో..

వనస్థలిపురం: పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతించాలని కోరుతూ వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హయత్‌నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, చింతల అరుణాసురేందర్‌యాదవ్, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి రవికిరణ్ పొనుగోటి, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

బడంగ్‌పేట్‌లో చిన్నారుల క్యాండిల్ ర్యాలీ

సరూర్‌నగర్: పహల్గాంలో ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ, కాల్పుల్లో అసువులు బాసిన పర్యాటకులకు నివాళులర్పిస్తూ శనివారం రాత్రి బడంగ్‌పేట్‌లోని శ్రీగాయత్రీ స్కూల్ చిన్నారులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బడంగ్‌పేట్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.


బీజేపీ ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో మూసారాంబాగ్‌లో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి తదితరులు

మారుతీనగర్ చౌరస్తాలో..

కొత్తపేట: కొత్తపేట జడ్పీహెచ్‌ఎస్ నుంచి మారుతీనగర్ చౌరస్తాలో ఆదివారం రాత్రి బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షుడు తోట మహేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, విద్యార్థులు, యువకులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టి పహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. కార్పొరేటర్ పవన్‌కుమార్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనపై విద్యార్థులు దృష్టి పెట్టాలి : మంత్రి జూపల్లి

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టిపెట్టాలని రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం రాత్రి అబ్దుల్లాపూర్‌మెట్‌లో నిర్వహించిన బ్రిలియంట్ కళాశాల వార్షికోత్సవాలకు మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల చైర్మన్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన తప్పకుండా పాటించాలన్నారు. అప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అన్నారు. తెలంగాణలో పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయని దీంతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అదేవిధంగా పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంచి రంగాల్లో స్థిరపడి కళాశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కళాశాల చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు.


మంత్రి జూపల్లి కృష్ణారావుకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కసిరెడ్డి దుర్గాప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ షేక్ రుస్తుం, నరేంద్ర, వీరన్న, కంట్లం, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.


కృష్ణానగర్‌లో జై బాపూ, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, బండి మధు తదితరులు

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

ఎల్బీనగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి భారతీయుడిపై ఉన్నదని కాంగ్రెస్ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని కృష్ణానగర్‌కాలనీలో జైబాపూ, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాజ్యాంగాన్ని అవమానిస్తూనే ఉన్నదన్నారు. దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తున్నదన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజాస్వామిక చర్యలను ప్రజల్లో ఎండగడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్‌రావు, ప్రసన్నాంజనేయస్వామి ఆలయ చైర్మన్ తలాటి రమేష్‌నేత, ఖిల్లా మైసమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ సురేష్, ధర్మకర్తలు మహేందర్, సందీప్, సైదులు, భూపాల్‌రెడ్డి, యాదవరెడ్డి, లింగస్వామిగౌడ్, జగన్నాథం పాల్గొన్నారు.

అమావాస్యను పురస్కరించుకొని అన్నదానం

చంపాపేట, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): చంపాపేటలోని మాతా అన్నపూర్ణేశ్వరి అన్నప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని భక్తాంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో 500మంది ప్రజలకు అన్నప్రసాదం కమిటీ చైర్మన్ దండేటికార్ భగవత్‌జీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవిముదిరాజ్, కమిటీ సభ్యులు సుశీల్‌కుమార్, సంతోష్‌లడ్డా, గణసాల వెంకటేష్, ఆడేళ్ల రాజా, వెంకటేష్, టింగ్లీకర్ రాజేష్, షానవాజ్ ఉస్సేనీ, మురళీధర్, తిలక్‌రాజ్, మనోహర్ పాల్గొన్నారు.



కొత్తపేట శ్రీలక్ష్మి అంబికా రెసిడెన్సీకి చెందిన మన్నెం బుచ్చిరెడ్డి అమెరికాలో ఉన్న తన చిన్న కుమారుడు వరుణ్‌కుమార్‌రెడ్డి సూచన మేరకు ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహానికి రూ. 1,02,500ల విలువ గల 5 కంప్యూటర్లు, వాటి పరికరాలతో పాటు వివిధ తరగతులలో చదువుతున్న విద్యార్థులకు ఫీజుల నిమిత్తం రూ. 50 వేల నగదు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి సతీమణి అరుణ, పెద్ద కుమారుడు వెంకట్‌రామ్‌రెడ్డి, గృహ అధ్యక్షుడు మార్గం రాజేష్ పాల్గొన్నారు. - ఎల్బీనగర్, ఆంధ్రజ్యోతి

రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిని కరిచిన పెంపుడు కుక్క

- బాధితుడికి గాయాలు
- కుక్క యజమానిపై కేసు నమోదు

సైదాబాద్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిని పెంపుడు కుక్క కరవడంతో గాయాలయ్యాయి. దీంతో బాధితుడు ఫిర్యాదు చేయడంతో కుక్క యజమానిపై సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. జయనగర్‌కు చెందిన కమల్‌పాషా శనివారం సాయంత్రం ఇంటి నుంచి నడుచుకుంటూ మసీదు వద్దకు వెళ్తున్నాడు. మార్గమధ్యలో ఇంద్రప్రస్థకాలనీలో ఓ ఇంటి నుంచి పెంపుడు కుక్క వచ్చి అతడిని తరుముకుంటూ వచ్చి దాడి చేసి కరిచింది. ఈ ఘటనలో కింద పడ్డ బాధితుడికి గాయాలయ్యాయి. మూడు సంవత్సరాలుగా ఆ కుక్కతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు యజమాని సిమ్రాన్ ఠాకూర్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని బాధితుడు వాపోయారు. ఈ ఘటనపై బాధితుడు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కుక్క యజమాని సిమ్రాన్ ఠాకూర్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా తైక్వాండో కరాటే చాంపియన్‌షిప్ పోటీలు

- సరూర్‌నగర్ స్టేడియంలో 1000 మందితో ఫాస్ట్ కిక్కింగ్ కాంపిటేషన్

ఎల్బీనగర్ : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మొదటి ఇండో నేపాల్ ఇంటర్నేషనల్ ఓపెన్ టైక్వాండో కరాటే, కుంఫు, మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ -2025 పోటీలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ ఓపెన్ తైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్‌రెడ్డి, కోచ్ ఖలీల్, గజిందర్ ఆధ్వర్యంలో స్పీడ్ కిక్కింగ్ స్పీడ్ పంచింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 1000మందికి పైగా ఔత్సాహిక క్రీడాకారులు పాల్గొన్నారు. ఒకే సారి వెయ్యి మంది ఫాస్ట్ కిక్కింగ్‌లో పాల్గొని హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో నమోదు చేశారు. దీంతో హై రేంజ్ ప్రతినిధులు సుమన్ పల్లె, శ్రీకాంత్‌ల చేతుల మీదుగా రికార్డు పత్రాన్ని అమికల్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ వీణా వాహినికి అందజేశారు. ఈ పోటీల్లో విజేతలకు సుమన్ పల్లె గుర్తింపు పత్రాలను అందజేశారు. కార్యక్రమం లో గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత జయంత్‌రెడ్డి, ఖాన్, ఖాజా అఫ్రిది, ముర్‌వాసిఫ్‌అలీఖాన్ పాల్గొన్నారు.



హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ వీణా వాహినికి ప్రదానం చేస్తున్న హైరేంజ్ ప్రతినిధులు

త్వరలో దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధి కమిటీలు

ఓల్డ్‌మలక్‌పేట : రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగ సంక్షేమ అభివృద్ధి కమిటీలు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క దివ్యాంగుడికి చేరేవిధంగా కమిటీ కృషి చేస్తుందన్నారు. మలక్‌పేటలోని దివ్యాంగుల సంక్షేమ భవన్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగ సంఘాలకు దిశానిర్దేశం చేయడం జరిగిందని ఇప్పటి వరకు జరిగిన దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి పట్ల దివ్యాంగులందరు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

రజతోత్సవ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పాతికేళ్ల ప్రస్థానం సందర్భంగా వరంగల్‌లో నిర్వహించిన రజతోత్సవ మహాసభ తెలంగాణ రాజకీయాల్లో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నదని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ సభ నేపథ్యంలో మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన గులాబీ జెండాలను ఆమె ఎగురవేశారు. అనంతరం వరంగల్‌కు బయలుదేరనున్న వాహనాల ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ సీఎంగా లేని రాష్ట్రాన్ని ప్రజలు ఊహించుకోలేక పోతున్నారని వ్యాఖ్యానించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ బడంగ్‌పేట్, మీర్‌పేట్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, అర్కల కామేశ్‌రెడ్డి, మాజీ మేయర్ దుర్గాదీప్‌లాల్, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్లు సూర్లగంటి అర్జున్, అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్ : బీఆర్‌ఎస్ రజతోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం హయత్‌నగర్ డివిజన్‌లో జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి వాహనాల కాన్వాయ్‌తో ఊరేగింపుగా వరంగల్ రజతోత్సవ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి వైపు పయణించిందని అన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు వరంగల్ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తిరుమల్‌రెడ్డి, స్కైలాబ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభించిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్ : బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ నాయకుడు దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పెద్దఅంబర్‌పేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఅంబర్‌పేట్ చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ జెండాను రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం భువనగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్‌తో కలిసి మంచిరెడ్డి వరంగల్ బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ ర్యాలీని ప్రారంభించారు. వందలాది కార్లలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో ఆ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వరంగల్ బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లారు.


బీఆర్‌ఎస్ బడంగ్‌పేట్ నేతలతో కలిసి వరంగల్ సభకు బయలుదేరుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి


వరంగల్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులతో కలిసి ఊరేగింపుగా వెళ్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


పెద్దఅంబర్‌పేట్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేస్తున్న జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

సైదాబాద్, ఐఎస్‌సదన్‌ల నుంచి..

సైదాబాద్ : బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు ఐఎస్‌సదన్, కుర్మగూడ డివిజన్ల నుంచి యాఖత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వప్నారెడ్డి ఆధ్వర్యంలో, సైదాబాద్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొరుడు భూమేశ్వర్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు.

హస్తినాపురం నుంచి..

చంపాపేట: రజతోత్సవ సభకు బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆందోజు సత్యంచారి ఆధ్వర్యంలో హస్తినాపురం డివిజన్‌లోని ఆయా కాలనీలు, బస్తీలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంపాపేట డివిజన్..

రజతోత్సవ సభకు చంపాపేట డివిజన్ నుంచి బీఆర్‌ఎస్ నేతలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కర్మన్‌ఘాట్‌లోని పోచమ్మ ఆలయం నుంచి బస్సులు, కార్లలో నేతలు బయలుదేరారు.

అర్ధరాత్రి రోడ్లపై తిరగొద్దు.. బాక్స్ క్రికెట్ ఆడొద్దు: ఇన్‌స్పెక్టర్ నాగరాజు

సరూర్‌నగర్ : బర్త్‌డేలు, ఇతరత్రా ఫంక్షన్ల పేరుతో అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే యువకులపై కేసులు నమోదుచేసి జైలుకు పంపిస్తామని మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ కీసరి నాగరాజు హెచ్చరించారు. రాత్రి నిర్ణీత సమయం ముగిసిన తర్వాత బాక్స్ క్రికెట్ ఆడొద్దని, పెద్దగా వాహనాల శబ్దంచేస్తూ రోడ్లపై సంచరించొద్దని ఆయన సూచించారు. ఇటీవలి కాలంలో రాత్రి పొద్దుపోయాక మీర్‌పేట్ పరిధిలో యువకుల హంగామా ఎక్కువైనట్టుగా వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో రాజకొండ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నందనవనం, భూపేశ్‌గుప్తానగర్, టీకేఆర్ కాలేజీ రోడ్, ఆర్‌ఎన్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో ఆపరేషన్ ఛబుత్రా పేరుతో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల్లో రాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారు జామున 3గంటల వరకు అకారణంగా వాహనాలతో రోడ్లపై తిరుగుతున్న 113మందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారందరికీ స్థానిక కమ్యూనిటీ హాల్ వద్ద కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అర్ధరాత్రి రోడ్లపై తిరగడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలగడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు సైతం జరిగే అవకాశమున్నదని అన్నారు. బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ల వద్ద సైతం రాత్రిపూట ఎవరూ గుమికూడొద్దని, క్రికెట్ ఆడుతూ పెద్దగా అరవడంతో స్థానికులకు నిద్రాభంగం కలుగుతుందని, ఈ దృష్ట్యా నిర్వాహకులు సైతం వాటిని నిర్ణీత సమయం తర్వాత మూసేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇకపై తరచుగా ఆపరేషన్ ఛబుత్రా నిర్వహిస్తామని, రోడ్లపై తిరిగే యువకుల వాహనాలు స్వాధీనం చేసుకుని లైసెన్సులు రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్‌ఐలు చంద్రశేఖర్, రాజశేఖర్, సిబ్బంది నాగరాజు, గణేశ్ పాల్గొన్నారు.